క్లుప్తంగా

వలంటీర్ల రాజీనామా



రామేశ్వరంలో రాజీనామా పత్రాలను కార్యదర్శికి ఇస్తున్న వలంటీర్లు

సఖినేటిపల్లి: మండలంలోని రామేశ్వరంలో పలువురు గ్రామ వలంటీర్లు బుధవారం స్వచ్ఛందంగా తమ పదవులకు రాజీనామా చేశారు. ఇక నుంచి నేరుగా వైఎస్సార్ సీపీ కార్యకర్తలుగా కొనసాగుతామన్నారు. పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండో పర్యాయం ముఖ్యమంత్రిని చేయడమే తమ లక్ష్యమని వారు తెలిపారు. తర్వాత రాజీనామా పత్రాలను కార్యదర్శికి ఇచ్చారు.

ఇద్దరు సస్పెన్షన్

మలికిపురం: గుడిమెళ్లంక గ్రామానికి చెందిన వలంటీర్లు గెడ్డం కిరణ్‌కుమార్, చిట్టూరి నాగపవన్‌లను విధుల నుంచి తొలగించినట్లు ఎంపీడీఓ ముత్యం వీరాస్వామి నాయుడు తెలిపారు. రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొంటున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేసి చర్యలు తీసుకున్నామన్నారు.

శివాలయానికి శంకుస్థాపన



ఉమానాగలింగేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపనలో భక్తులు

పి.గన్నవరం: నాగుల్లంక గ్రామంలో రూ.3 కోట్లతో ఉమానాగలింగేశ్వర స్వామివారి ఆలయ నిర్మాణానికి బుధవారం గ్రామస్తులు శంకుస్థాపన చేశారు. ఆలయ కమిటీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో వివిధ పూజలు జరిగాయి. స్థానికులతో పాటు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తరలివచ్చారు. ఆలయ నిర్మాణానికి కసుకుర్తి లక్ష్మి, ఆమె కుమారుడు శ్రీధర్ 15 సెంట్ల స్థలాన్ని విరాళంగా ఇచ్చారు. కార్యక్రమాల్లో సర్పంచ్ యల్లమెల్లి కృష్ణవేణి, పాలూరి వీర వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్టాక్ పాయింట్ల పరిశీలన

మామిడికుదురు: వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించే విద్యా కానుక వస్తువులకు సంబంధించిన లూటుకుర్రు స్టాక్ పాయింట్‌ను రాష్ట్ర పరిశీలకురాలు డి.మాధవీలత బుధవారం పరిశీలించారు. స్కూల్ బ్యాగ్స్, యూనిఫారమ్స్, టెక్ట్ బుక్స్, వర్క్ బుక్స్, షూస్, సాక్స్, బెల్ట్, డిక్షనరీలను లూటుకుర్రు స్టాక్ పాయింట్‌లో భద్రపరుస్తారని ఎంఈఓలు ఎస్.లక్ష్మీనారాయణ, మోకా వెంకన్నబాబు తెలిపారు. జిల్లా సమగ్ర శిక్ష సీఎంఓ బీవీవీ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

విద్యార్థినులకు అభినందన



అడబాల సూర్య నాగవేణి కీర్తనను అభినందించిన కలెక్టర్ హిమాన్షు శుక్లా

మలికిపురం: పదో తరగతిలో 590 మార్కులతో ప్రతిభ చాటిన కేశనపల్లి యెనుముల బ్రహ్మానందం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని అడబాల సూర్య నాగవేణి కీర్తనను కలెక్టర్ హిమాన్షు శుక్లా అభినందించారు. బుధవారం అమలాపురం కలెక్టర్ కార్యాలయంలో ఆమెను శాలువాతో సత్కరించారు. డీఈఓ కమలకుమారి పాల్గొన్నారు.

మామిడికుదురు: పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన మొగలికుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బొంతు హర్షితను రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం ఘనంగా సన్మానించింది. హర్షితతో పాటు ఆమె కుటుంబ సభ్యులను సత్కరించి అంబేడ్కర్ చిత్రపటాన్ని అందించారు. హర్షిత 590 మార్కులతో జిల్లాలో 5వ స్థానంలో నిలిచిందని సంఘ మండల శాఖ అధ్యక్షుడు భూపతి మనోహర్‌రాజు అన్నారు. ప్రధాన కార్యదర్శి కారుపల్లి కల్యాణ్ బాబు, ప్రతినిధులు నేల శ్రీనివాసరావు, పెయ్యల వీరభద్రరావు పాల్గొన్నారు.

మళ్లీ గెలిచేది జగనన్నే..

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి
- అడుగడుగునా ప్రజల బ్రహ్మరథం
- వైఎస్సార్ సీపీకి సంపూర్ణ మద్దతు



ఖండ్రిగలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి



వెలిచేరులో ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన టీడీపీ, జనసేన నాయకులు

కొత్తపేట: స్థానిక వైఎస్సార్ సీపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డికి ఎన్నికల ప్రచారంలో అఖండ ప్రజాదరణ లభించింది. బుధవారం సాయంత్రం కొత్తపేట మండలంలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. తొలిరోజు మధ్యాహ్నం నుంచి ఖండ్రిగ, బిళ్లకుర్రు, మోడేకుర్రు గ్రామ పంచాయతీల పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. మోటార్ సైకిళ్లతో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. అడుగడుగునా ప్రజలు పూలమాలలతో జగ్గిరెడ్డికి ఘన స్వాగతం పలకారు. ప్రధాన గ్రామాల్లోని రోడ్లలో ప్రచార రథంపై రోడ్ షో నిర్వహించగా, పక్క రోడ్లలో మోటార్‌సైకిల్‌పై, పాదయాత్ర ద్వారా ప్రజలకు జగ్గిరెడ్డి అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పేద కుటుంబాల్లో వెలుగు నింపిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మళ్లీ పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. పేద, సామాన్య వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. దాదాపు ప్రతి కుటుంబంలో అందరికీ లబ్ధి చేకూరిందన్నారు. గడిచిన ఐదేళ్లు పార్టీ రహితంగా పథకాలు అమలు చేసి, సుపరిపాలన సాగించిన వైఎస్సార్ సీపీకి ఓట్లు వేసి ఇక్కడ తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, తద్వారా జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని ఆయన కోరారు. అలాగే అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి రాపాక వరప్రసాద్‌ను గెలిపించడం ద్వారా పార్లమెంట్‌లో వైఎస్సార్ సీపీ బలం పెంచి రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలని పిలుపునిచ్చారు.

ఈ ప్రచారంలో అముడ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీ మార్గన గంగాధరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు గూడపాటి రమాదేవి, మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల వీరభద్రరావు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ మునునూరి వెంకటేశ్వరరావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు దూనబోయిన నవదీప, నెల్లి లక్ష్మీపతిరావు, కుడుపూడి రామలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు పితాని లక్ష్మీతులసి, బొక్కా నాగరాణి, గ్రామ పార్టీ అధ్యక్షులు బొక్కా సత్యనారాయణ, కాకర సర్వేశ్వరరావు, మామిడిశెట్టి ఏడుకొండలు పాల్గొన్నారు.

మంచి చేశాం.. మీ ముందుకు వస్తున్నాం

ఆత్రేయపురం: సీఎం జగన్ పాలన ద్వారా మంచి చేశాం.. మళ్లీ మీ ముందుకు వస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని వెలిచేరు, పేరవరం గ్రామాల్లో ఆయన ఇంటింటా పర్యటించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించామని, గ్రామ సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా అవినీతికి తావు లేకుండా పథకాలు అందించామన్నారు. వెలిచేరులో వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు నేరుగా రూ.27,03,21,414, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రూ 4.06 కోట్ల నిధులు వెచ్చించామన్నారు. పేరవరంలో సంక్షేమ పథకాల ద్వారా రూ.26.16 కోట్లు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రూ.3.89 కోట్లు అందించామన్నారు. ప్రతిపక్షాలకు ఇవేమీ కనపడడం లేదన్నారు.



పేరవరంలో వైఎస్సార్ సీపీలో చేరిన జనసేన నాయకులు

భారీగా చేరికలు

వెలిచేరులో జనసేన పార్టీ నుంచి వైఎస్సార్ సీపీ పార్టీలోకి ఎమ్మెల్యే జగ్గిరెడ్డి సమక్షంలో భారీగా చేరికలు జరిగాయి. ఆ గ్రామానికి చెందిన టీడీపీ మండల వాణిజ్య విభాగం అధ్యక్షుడు కారుమూరి వీరభద్రరావు, నాయకుడు మేడిమి రామకృష్ణ, జనసేన నాయకులు కాకుమళ్ల అయ్యప్ప, గారపాటి సురేష్, శనగశెట్టి శివ, విప్పర్తి వినోద్, పంబల గౌతమ్‌తేజ, బీర సతీష్, నాగిరెడ్డి శ్రీను, శీలి పెంటయ్య, వరదా బ్రహ్మయ్య తదితరులు వైఎస్సార్ సీపీలో చేరారు. పేరవరంలో జనసేన పార్టీ నుంచి కోట వెంకటరమణ, రేలంగి గోపి, మట్టా సత్యనారాయణ, కోట నాగేశ్వరరావు, గంగాధరం, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, జక్కా రాజేష్, కోట నాగేంద్ర తదితరులు ఎమ్మెల్యే జగ్గిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల్ని మోసం చేయడమే అజెండా సాగుతున్న టీడీపీలో కొనసాగలేక వైఎస్సార్ సీపీలో చేరామని, ఎమ్మెల్యే జగ్గిరెడ్డి విజయానికి కృషి చేస్తామన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కొత్తపేట: మోడేకుర్రు విద్యుత్తు ఫీడర్ పరిధిలో వివిధ పనుల నిమిత్తం మోడేకుర్రు, గొలకోటివారిపాలెం గ్రామాలకు గురువారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదు. ఈ విషయాన్ని బుధవారం ఆ శాఖ అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.రవికుమార్ తెలిపారు.

రేపు పలు గ్రామాల్లో..

మామిడికుదురు: నగరం, మగటపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో ఈ నెల 26వ తేదీ శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.రవికుమార్ తెలిపారు. ఆ రోజు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. 33 కేవీ లైన్లలో చెట్ల కొమ్మల తొలగింపులో భాగంగా ఈ అంతరాయం కలుగుతుందన్నారు. **రావులపాలెం:** మండలంలో విద్యుత్ లైన్ల మరమ్మతుల దృష్ట్యా పలు ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ విద్యుత్ సరఫరా నిలివేయనున్నారు. వెదిరేశ్వరం ఫీడర్, ఈతకోట సెక్షన్ పరిధిలో దేవరపల్లి, వెదిరేశ్వరం, కోసూరి నగర్, గరువు, కేతరాజుపల్లి, చెల్లిరేవు గ్రామాలకు సరఫరా ఉండదు. రావులపాలెం సీఆర్‌సీ ఫీడర్ పరిధిలోని కొత్తకాలనీ, వెదిరేశ్వరం రోడ్ ఏరియాలకు అంతరాయం కలుగుతుంది.

నిత్యాన్నదానానికి విరాళం



దాతలకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ ఉద్యోగులు

మామిడికుదురు: అప్పనపల్లి బాల బాలాజీ స్వామి ఆలయంలో నిత్యాన్నదానం ట్రస్టుకు పాశర్లపూడిబాడవకు చెందిన ఆకుల స్వామి నాయుడు, పద్మ దంపతులు బుధవారం రూ.22,720 విరాళంగా అందించారు. తమ కుమారుడు ఆకుల రామకృష్ణ జ్ఞాపకార్థం ఏటా ఏప్రిల్ 28న అన్నదానం చేయాలని కోరారు. దాత కుటుంబ సభ్యులకు స్వామి వారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు.

విఘ్నేశ్వరుని సన్నిధిలో త్రిమూర్తులు పూజలు



అయినవిల్లి విఘ్నేశ్వరుని ఆలయంలో తోట త్రిమూర్తులు దంపతుల పూజలు

అయినవిల్లి: అయినవిల్లి విఘ్నేశ్వరస్వామి వారి ఆలయంలో మండపేట నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోట త్రిమూర్తులు కుటుంబ సమేతంగా బుధవారం పూజలు నిర్వహించారు. సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పూజలు నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో స్వామిని దర్శించి నామినేషన్ వేయడం తనకు ఆనాయితీగా వస్తుందని ఆయన అన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఆయన వెంట కుమారుడు పృథ్వీరాజ్, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు ఉన్నారు.

జగనన్న పాలనలో అన్నివర్గాలకు సంక్షేమం

- పి.గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి విప్పర్తి
- వైఎస్సార్ సీపీలో 35 కుటుంబాల చేరిక





వైఎస్సార్ సీపీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానిస్తున్న విప్పర్తి వేణుగోపాలరావు, జి.అగ్రహారంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న వేణుగోపాలరావు

అంబాజీపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో అన్నివర్గాల సంక్షేమం జరిగిందని ఎమ్మెల్యే అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. గంగలకుర్రు అగ్రహారంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు విత్తనాల ఇంద్రశేఖర్ ఆధ్వర్యంలో తెలుగు జనతా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాయుడు రవిశంకర్‌తో పాటు 35 కుటుంబాలు వేణుగోపాలరావు సమక్షంలో బుధవారం వైఎస్సార్ సీపీలో చేరాయి. ఈ సందర్భంగా విప్పర్తి మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు పన్నినా జగన్ ముందు నిలబడలేవన్నారు. పాండవుల ధర్మం ముందు కౌరవుల బలం సరిపోలేదన్నారు. చంద్రబాబుకు పేదలంటే చిన్న చూపన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు మంచి జరగాలంటే జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నారు. ఆయన పాలనలోనే అర్హులందరికీ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతాయన్నారు. అంతకు ముందు పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పీకే రావు, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నేలపూడి స్టాలిన్‌బాబు, జిల్లా పార్టీ ప్రచార విభాగ అధ్యక్షుడు దొమ్మేటి సత్యమోహన్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా విప్పర్తి వేణుగోపాలరావు, ఎంపీగా రాపాక వరప్రసాద్‌లను గెలిపించాలన్నారు. ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, సర్పంచ్‌లు దొంగ నాగేశ్వరరావు, కాంద్రేగుల శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు విత్తనాల దుర్గాభవాని, నెల్లి పండు, జిల్లా నాయకులు ఎంఎం శెట్టి, కొర్లపాటి కోటబాబు, చింతపల్లి వెంకటేశ్వరరావు, ఉందుర్తి నాగబాబు, మెల్లం లక్ష్మీప్రసాద్ పాల్గొన్నారు.

పేదల ప్రభుత్వాన్ని గెలిపించుకుందాం

సంక్షేమ పథకాల ద్వారా పేదలకు అండగా నిలుస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించుకుందామని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు కోరారు. గంగలకుర్రు అగ్రహారం, గంగలకుర్రు, మొసలపల్లి గ్రామాల్లో వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు విత్తనాల ఇంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వేణుగోపాలరావు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో జగనన్న ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చి సరికొత్త చరిత్ర సృష్టించారన్నారు. అవినీతికి తావులేకుండా వలంటీర్ల ద్వారా ప్రభుత్వ పథకాలను లబ్ధిదారుల ఇంటికే అందించారన్నారు. మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరీదేవి, నియోజకవర్గ పరిశీలికులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, ఉభయ గోదావరి జిల్లాల గ్రీవెన్స్ కన్వీనర్ పేరి శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో రాయుడు చంటి, రాయుడు కృష్ణమహేష్, పులిదిండి మంగాదేవి, రాయుడు మీరయ్య, దొంగ హరి, పులిదిండి పండు, దొమ్మేటి నాగన్న, పితాని కాశీ, మంతెన శ్రీనురాజు తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన నాయకులకు వైఎస్సార్ సీపీ కండువాలు వేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు

వైఎస్సార్ సీపీలో చేరికలు

పి.గన్నవరం: రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ మళ్లీ ఘన విజయం సాధించడం ఖాయమని పిగన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. ముంగండ గ్రామానికి చెందిన 20 మంది టీడీపీ నాయకులు స్థానిక పార్టీ కార్యాలయంలో విప్పర్తి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. నాయకులు విత్తనాల సూర్యనారాయణ, మామిడిశెట్టి వీరబాబు, మట్టపర్తి ఉమా మహేశ్వరరావు, కాండ్రేగుల సుబ్రహ్మణ్యం, యనమదల వెంకటేశ్వరరావు, పెచ్చెట్టి దుర్గారావు, బొక్కా శ్రీనివాస్ తదితరులకు విప్పర్తి వైఎస్సార్ సీపీ కండువాలు వేసి ఆహ్వానించారు. మండల పార్టీ అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వరరావు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కడలి వెంకటరమణ, పార్టీ రాష్ట్ర నాయకులు దొమ్మేటి వెంకట శివరామన్, పితాని నరసింహారావు, పెచ్చెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పది నామినేషన్ల దాఖలు

పి.గన్నవరం: నామినేషన్ల పర్వంలో ఆరో రోజైన బుధవారం పి.గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి ముగ్గురు అభ్యర్థులు నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా కొల్లాబత్తుల సత్యనారాయణ, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థిగా ఖండవిల్లి సురేంద్ర, స్వతంత్ర అభ్యర్థిగా గిడ్డి ఆనందరావు నామినేషన్ పత్రాలను అందించారు. ఇదిలాఉంటే ఎన్నికల పరిశీలకుడు రాజేశ్వర్ గోయల్ స్థానిక ఆర్‌ఓ కార్యాలయంలో నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. నోటీస్ బోర్డును తిలకించారు. స్థానిక మూడు రోడ్ల సెంటర్లో ఎస్ఎస్ టీమ్ పనితీరును పరిశీలించి పలు సూచనలిచ్చారు. ఏఆర్‌ఓ షేక్ హుస్సేన్, ఎంపీడీఓ త్రిశూలపాణి, డీటీ దేవళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట: స్థానిక అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఏడుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో టీడీపీ అభ్యర్థిగా బండారు సత్యానందరావు, ఆయన సతీమణి కమలారాణి మరో నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థిగా రౌతు ఈశ్వరరావుతో పాటు రౌతు కాశీ విశ్వనాథ్, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దడాల చంద్రరావు, స్వతంత్ర అభ్యర్థులుగా ఇసుకపట్ల ఇమ్మానుయేలు కుమార్, సత్యాల అరుణ్‌కిరణ్ నామినేషన్లు దాఖలు చేశారు.



పి.గన్నవరం ఆర్‌ఓ కార్యాలయంలో నామినేషన్ల ప్రక్రియను పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకుడు రాజేశ్వర్

వైఎస్సార్ సీపీ విజయం ఖాయం

రాజోలు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు



మలికిపురంలో వైఎస్సార్ సీపీలో చేరిన వారికి పార్టీ కండువాలు వేస్తున్న గొల్లపల్లి సూర్యారావు

సఖినేటిపల్లి: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం ఖాయమని రాజోలు నియోజకవర్గ ఆ పార్టీ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. బుధవారం సఖినేటిపల్లిలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకూ వెళ్లి ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ ఐదేళ్లలో సీఎం జగన్ ప్రభుత్వం పేదలకు అందించిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. పథకాలు యథాతథంగా కొనసాగాలంటే మళ్లీ జగన్‌ను సీఎంగా చేసుకోవాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు సత్ఫలితాలను ఇచ్చాయన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య పరిమితిని రూ.25 లక్షలకు సీఎం జగన్ పెంచడం ఎంతో గొప్ప విషయమన్నారు. రాజోలు నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న తనకు, అమలాపురం నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాపాక వరప్రసాదరావుకు ఓట్లు వేసి గెలిపించాలని గొల్లపల్లి కోరారు. ఎంపీపీ వీరా మల్లిబాబు, నెడ్‌క్యాప్ డైరెక్టర్ పాటి శివకుమార్, చింతా పండు పాల్గొన్నారు.

మలికిపురం: మామిడికుదురు మండలం ఈదరాడ గ్రామ పంచాయతీ జనసేనకు చెందిన వార్డు సభ్యుడు సిర్రా రాజేష్ తన అనుచరులతో కలసి వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ మేరకు మలికిపురం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు సమక్షంలో వారంతా వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి గొల్లపల్లి పార్టీ కండువాలను వేసి సాదరంగా ఆహ్వానించారు. గతంలో ఎమ్మెల్యేగా గొల్లపల్లి చేసిన సేవలు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరామని వారు అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు అడబాల బ్రహ్మజీ, నాయకులు సీహెచ్ సత్యనారాయణ, వి.మోహన్, భూపతి శ్రీను, పాలమూరి సూరిబాబు, పెదపూడి మణికంఠ, పి.గణేష్, తాడి సహదేవ్ పాల్గొన్నారు.

జగన్‌తోనే సంక్షేమ పథకాలు

సఖినేటిపల్లి: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించేందుకు ప్రజలను సంసిద్ధం చేయాలని జేసీఎస్ మండల ఇన్‌చార్జి నల్లి మోహన్ అన్నారు. అంతర్వేది దేవస్థానం గ్రామంలో పార్టీ నాయకుడు నక్కా రామారావు అధ్యక్షతన సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, బూత్ కోర్ కమిటీ సభ్యులతో మేము సిద్ధం, మా బూత్ సిద్ధం పేరుతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిద్ధం కిట్లను సర్పంచ్ కొండా జాన్‌బాబు పంపిణీ చేశారు. అనంతరం మోహన్ మాట్లాడుతూ సీఎంగా వైఎస్ జగన్‌ను గెలిపించుకునేందుకు అంతా సిద్ధంగా ఉండాలని కోరారు. నాయకులు చొప్పల నాగేశ్వరరావు, గునిశెట్టి వాసు, నల్లి ఆశీర్వాదం, గుర్రం దాసు, కె.విజయరత్నం, బుంగ విజయ్ మోహన్, జి.రాజబాబు, సీహెచ్ నరసింహస్వామి, కె.బాబి తదితరులు పాల్గొన్నారు.



సఖినేటిపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న గొల్లపల్లి సూర్యారావు



అంతర్వేది దేవస్థానంలో మేము సిద్ధం, మా బూత్ సిద్ధం కార్యక్రమంలో కిట్లు ఇస్తున్న సర్పంచ్ జాన్‌బాబు

వైభవంగా వేంకటేశ్వరుని కల్యాణం



అంతర్వేదిలో స్వామివారి నక్షత్ర మాలధారణ చేసిన భక్తులతో అర్చకుడు



అయినవిల్లిలో స్వామికి పల్లకిసేవ నిర్వహిస్తున్న ఆలయ నిర్వాహకులు

అయినవిల్లి: నల్లచెరువు గ్రామంలో కొలువైన శ్రీపద్మావతి గోదాదేవి సమేత వేంకటేశ్వర స్వామివారి కల్యాణం బుధవారం వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు గణేషుల వెంకటేశ్వరరావు దంపతుల ఆధ్వర్యంలో వేదపండితులు, అర్చకులు స్వామికి విశేష పూజలు చేశారు. పల్లకి సేవ, మధ్యాహ్నం కల్యాణోత్సవం జరిపారు.

నక్షత్ర మాల దీక్షాధారణ

సఖినేటిపల్లి: అంతర్వేది లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయంలో 27 రోజుల స్వామివారి నక్షత్ర మాల దీక్షాధారణను అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో దీక్షాధారణ భక్తులతో స్థానాచార్య వింజమూరి రామరంగాచార్యులు, ప్రధాన అర్చకుడు పాణింగిపల్లి శ్రీనివాస కిరణ్, వేదపండితుడు చింతా వెంకటశాస్త్రి పూజలు చేయించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

అంబాజీపేట: ఇసుకపూడిలో వేంచేసి ఉన్న బంగారమ్మ, మావుళ్లమ్మ అమ్మవార్ల తీర్థాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ఆడపడుచులు ప్రత్యేక పూజలు చేశారు.

ఆలమూరు: సంధిపూడిలో శ్రీరావులమ్మ అమ్మవారి జాతర, తీర్థ మహోత్సవాలకు బుధవారం అంకురార్పణ జరిగింది. మే 7న జాతర, 8న తీర్థం జరగనుంది. అలాగే అమ్మవారి ఆలయ వార్షికోత్సవాలను పురస్కరించుకుని గ్రామస్తుల సహకారంతో పిండి వంటలతో అన్న సమారాధన జరిగింది.